రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కలిసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం : పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో నూతన రైతుబజార్ ను మంజూరు చేసినందుకుగాను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడుని విజయవాడలోని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలను పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా పాతపట్నం నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు. పాతపట్నం నియోజకవర్గంకు అన్ని విధాలుగా సహాయసహా కారాలు అందించాలని ఎమ్మెల్యే మంత్రి అచ్చెన్నను కోరారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం

పేజి నెం. 9

శనివారం 31, మే 2025

మండల పరిషత్‌లో తూతూ మంత్రంగా యోగాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: శుక్రవారం సరుబుజ్జిలి మండల పరిషత్తు కార్యాలయంలో యోగ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతర కృషి ఫలితంగా , జూన్ 21ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది. దాని తీర్మానంలో, "జీవితంలోని అన్ని అంశాల మధ్య సమతుల్యతను సాధించడమే కాకుండా, ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు యోగా సమగ్ర విధానాన్ని అందిస్తుంది" అని %ఖచీ+ూా% ఆమోదించింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎవత్ భారత దేశ ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలు బాధ్యతగా యోగ శిక్షణా తరగతులు నిర్వహించటం జరుగుతుంది. ప్రతీ సగటు భారతీయుని నిత్య కృతులలో భాగంగా యోగ ఉండాలనే మోడీ శంకల్పణ్ణి బలపరుస్తూ రాష్ట్రంలో చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతీ మండల, జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు విస్తృత ప్రచారం చేస్తూ యోగ వలన మానవాళి పొందగలిగే ఫలితాలను వివరించాలని పెరకున్నారు. అయితే సరుబుజ్జిలి మండలానికి వొచ్చేసరికి అది తూ తూ మంత్రాంగనే జరిగింది. మండల పరిశీత్ లో ఎమ్. పి.డి.ఓ. పావని సమక్షంలో శుక్రవారం యోగ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫోటోలకి మాత్రమే పరిమితమైంది. ఈ కార్యక్రమమునకు ఏ.వో. బి.వి.ఎస్. ప్రసాదరావు ఎం.ఈ.ఓ శ్రీనివాసరావు మండల పరిషత్ సిబ్బంది మరియు పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనగ పలువురు ఉద్యోగుల గైర్హజరు ఇందుకు నిదర్శనం.

చరిత్రకారులు రైట్ సోదరులు

- ఎయిర్ ట్రావెల్ అసోసియేషన్ శ్రీకాకుళం అధ్యక్షులు లయన్ నటుకుల మోహన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : చరిత్రకారులు రైట్ సోదరులని, ట్రావెల్ అసోసియేషన్ శ్రీకాకుళం అధ్యక్షులు లయన్ నటుకుల. మోహన్ శుక్రవారం అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యాలయంలో రైట్ సోదరులలో ఒకరైన విల్బర్ రైట్ వర్ధంతి వేడుకను ఎయిర్ ట్రావెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విల్బర్ రైట్ చిత్రపటానికి మాలలు వేసి అంజలిఘటించి, సభ్యులు సిపి. బరాటం. శ్రీ రామ్ మూర్తి మాట్లాడుతూ రైట్ సోదరుల ఆలోచనకు జోహార్ అని, ప్రస్తుతం గగన విహారం చేస్తున్న ఎన్నో విమానాలు, హెలికాప్టర్లకు ఆద్యులు రైట్ సోదరులన్నారు. వీరు చేసిన సాహస కార్యాలు, పరిశోధనల కారణంగానే దూరతీరాలు దగ్గరవుతున్నాయని, 115 సంవత్సరాల క్రితం రైట్ సోదరులు కనిపెట్టిన ఎగిరే యంత్రానికి రెక్కలొచ్చాయని, విల్బర్ రైట్ (1867 ఏప్రిల్ 16 – మే 30, 1912) ఒక అమెరికన్ విమాన యజమాని, రైట్ సోదరులలో ఒకరు, తన అన్నయ్య ఓర్విల్ రైట్ తో కలిసి మొదటి విజయవంతమైన శక్తితో నడిచే విమానాన్ని నిర్మించి, ఎగరడంలో గణనీయమైన పాత్ర పోషించారణి, అటువంటి చరిత్రకారుల జీవితాలను ఆదర్శవంతంగా తీసుకొని వర్ధంతిని జరుపుకోవటం ఆవశ్యకమన్నారు. ఈకార్యక్రమంలో ఎయిర్ ట్రావెల్ అసోసియేషన్ సభ్యులు ఉరిటి. శ్రీనివాస రావు, కాపవరపు సీజు, సథరన్ ట్రావెల్స్ సభ్యులు, ఎస్ఎస్ జ్యులర్ శ్రీనివాస రావు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ జోన్ చైర్మన్ లయన్ పొన్నాడ రవి కుమార్, నూతన ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ, జోగి రాజు, ఇజ్జాడ అనిల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

అక్షయపాత్ర, రైస్ పుల్లింగ్ ముఠా అరెస్ట్

- లావాదేవీలు జరుగుతున్న చోట ముఠాని చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

- కేసు వివరాలను వెల్లడించిన అదనపు ఎస్పీ కెవి రమణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : అక్షయ పాత్ర, రైస్ పుల్లింగ్ పేరిట మోసాలకు పాల్పడుతున్న ముఠాని అరెస్టు చేసినట్లు శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేసు వివరాలను అదనపు ఎస్పీ కేవీ రమణ, డి.ఎస్.పి సిహెచ్ వివేకానంద తో పాటు వెల్లడించారు. సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్ పరిధిలో 29వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో 10 మంది వ్యక్తులు సరుబుజ్జిలి మండలం, వేన్నెలవలస గ్రామం నుండి రిజర్వాయర్ కి వెళ్ళు దారిలో కుడి వైపున ఉన్న పాడుపడిన బంగ్లా వద్ద పురాతన రైస్ పుల్లింగ్, అక్షయ పాత్ర అమ్ముట, కొనుట చేస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు సరుబుజ్జిలి పోలీసు స్టేషన్ ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారిని మధ్యవర్తుల సమక్షంలో విచారించి సాయంత్రం నాలుగు గంటలకు అరెస్టు చేసి మధ్యవర్తుల రిపోర్ట్ పైన నాలుగున్నర గంటలకు కేసు నమోదు చేశారని అదనపు ఎస్పి తెలిపారు. అరెస్టు అయిన వారు పూని భద్రయ్య, పచ్చితల రవి శంకర్, రుద్రరాజు వెంకట రంగరాజు, రౌతు కనకరాజు, నక్కిన రఘునాధరావు, గట్టెక్కల మురళీకృష్ణ, గరికి శ్రీను, కొండ శ్రీ వెంకట నాగ సత్యన్నారాయణ, పూని రాజు, కుప్పిలి భాస్కరరావు వీరిని అదుపులోకి తీసుకొని కేసు వివరాలను క్లుప్తంగా వివరించారు. విశాఖపట్నంకు చెందిన రవిశంకర్ మరియు అతని స్నేహితులు అయిన రుద్రరాజు వెంకటారంగరాజు, కనకరాజు, రఘునాధరావు, మురళీకృష్ణ, గరిక శ్రీను, కొండ వెంకట నాగ సత్యన్నారాయణ అను వారు విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, కరోన కారణంగా వ్యాపారంలో ఆర్థికంగా నష్టపోయి, సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గతంలో అనుభమున్న రవి శంకర్ మధ్యవర్తిత్వం ద్వారా పూని భద్రయ్య వద్ద, పురాతన వస్తువు అయిన రైస్ పుల్లింగ్ అక్షయ పాత్ర ను 25 లక్షలకు బేరం కుదుర్చుకుని, 29వ తేదీన మధ్యాన్నం ఒంటిగంటల సమయంలో 5 లక్షలు అడ్వాన్స్ ఇస్తుండగా సరుబుజ్జిలి పోలీసు స్టేషన్ ఎస్సై వారి సిబ్బందితో పట్టుకుని అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్టు చేశారు.

ప్రతిభకు ప్రశంస : పై కేసును ముద్దాయిల ను అదుపులోనికి తీసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించి కేసు చేదించడంలో ప్రతిభా కనబరిచిన. పి.సత్యన్నారాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఆమదాలవలస, ఎస్.హైమవతి, ఎస్ఐ-సరుబుజ్జిలి, సిబ్బంది జనార్ధనరావు, తిరుపతిరావు, గణపతిరావు, సత్యన్నారాయణ, లక్ష్మణరావు, నర్సింగరావు, సంతోష్ లను శ్రీకాకుళం జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కెవి రమణ, డిఎస్పి సిహెచ్ వివేకానంద తో పాటు ఆమదాలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ,సరుబుజ్జిలి ఎస్సై ఎస్ హైమావతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పని చేస్తూ వేతనదారుడు మృతి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని నందికొండ కొలనిలో విషాదం చోటుచేసుకుంది. సరుబుజ్జిలి పంచియతిలో నందికొండ కొలని సమీపంలో మెట్ట వద్ద ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమానికి సుమారు 100 మంది ఉపాధి హామీ వేతనదారులుతో నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం ఉపాధి పనులు నిర్వహిస్తుండగా ఎండ వేడిమి తట్టుకోలేక ఉపాధి కూలి కె. రామారావు అశ్వస్థతకు గురి అయ్యారు. తోటి వేతనదారులు అంత సపర్యలు చేసినప్పిటికి ఫలితం లేకపోయిందని ఎండ వేడిమి తట్టొకోలేక ప్రాణాలు విడిచారాని కనీసం కూలీలకు నీరసం వచ్చి ఒక నిమషం విశ్రాంతి తీసుకుందామన్న ఎటువంటి సౌకర్యాలు లేవని, గతంలో ఎండాకాలంలో తరఫ్లీన్లు పంపిని చేసేవారు, కానీ గత నాలుగు సవత్సరాలుగా తరఫ్లీన్లు పంపిణి లేకపోవాటంతో ఉపాధి కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఉపాధి వేతనదారులు పేర్కొన్నారు. ఉపాధి వేతన దారుడు చెనిపోవటానికి గల కారణాలను స్థానిక ఎస్.ఐ. బి. హైమావతిని వివరణ కోరగా, ప్రస్తుతానికి మృతదేహాన్ని శ్రీకాకుళం రిమ్స్ హాస్పత్రికి తరిలించినట్లు పెరకున్నారు. చెనిపోవటానికి గల కారణాలు తెలియవలిసి ఉన్నాయని అన్నారు.

ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వ్యక్తులు అరెస్టు

శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్లో వేర్వేరు కేసులు నమోదు



విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా బెట్టింగ్లకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేసినట్లు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో అదనపు ఎస్పి కె.వి రమణ డిఎస్పి సిహెచ్ వివేకానంద్ కేసు వివరాలను వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పోలీసు బృందాల నిఘా తో బెట్టింగ్ పాల్పడుతున్న వ్యక్తులను శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలో శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్టు చేసి నట్లు అదనపు ఎస్పీ తెలిపారు.

ఎచ్చెర్ల పోలీసులు తెలిపిన వివరాలు మేరకు వేరువేరుగా రాత్రి సమయంలో పొన్నాడ గ్రామం, హనుమాన్ జంక్షన్ వద్ద ఐపీఎల్ క్రికెట్లో భాగంగా ఆర్సీబీ కింగ్స్ పంజాబ్ జట్లు మధ్య జట్ల మధ్య జరుగుచున్న మ్యాచ్లో భారీగా అభ్యర్థులు బెట్టింగులకు పాల్పడుతున్నారనే సమాచారం మేరకు, నేను నా సిబ్బందితో కలిసి పొన్నాడ గ్రామం హనుమాన్ జంక్షన్ వద్దకు వెళ్ళగా అక్కడ నలుగురు వ్యక్తులు అనుమానితులుగా కనిపించి నందున వారి పేరు వివరములు అడగగా వారు వారి వారి స్నేహితులు తెలిసిన వాళ్ల నుండి బెట్టింగ్ డబ్బులను సేకరించి ఐపీఎల్ లో బెట్టింగ్ నిర్వహిస్తుండగా పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి బెట్టింగులకు పాల్పడిన 6 మొబైల్ ఫోన్స్, బెట్టింగు కు డబ్బులు కట్టే వ్యక్తుల వివరాలతో కూడిన 2 నోట్ బుక్స్ స్వాధీన పరుచుకొని నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారు దున్న మన్మధరావు, (విశాఖ పట్నం), పాలక కిషోర్, కర్రీ రవితేజ, బైరీ ఉపేంద్ర, (ఎచ్చెర్ల మండలం) ఉన్నారు.

శ్రీకాకుళం రూరల్ పోలీసు స్టేషన్ కేసు వివరాలు... శుక్రవారం ఉదయం ఎస్ఐ కు వచ్చిన సమాచారం మేరకు శ్రీకాకుళం మండలం ఒప్పంగి గ్రామం మంత్రి వీధిలో నివాసం ఉంటున్న మంత్రి ధనుంజయరావు అనువాని ఇంటి వద్ద క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంపై ఎస్ఐ ముందస్తుగా శ్రీకాకుళం డిఎస్పీ ఆదేశాల మేరకు తన సిబ్బందితో ఇద్దరు మధ్యవర్తులను తీసుకొని ధనుంజయరావు ఇంటిపై ఒప్పంగి గ్రామంలో రైడ్ చేయగా మంత్రి ధనుంజయరావు, దయాల శ్రీనివాసరావు, పోతిన మల్లయ్యపాలెం విశాఖపట్నం, దయాల శ్రీనివాసరావు భార్య సంగీత లక్ష్మి వయసు 45 సంవత్సరాలు అను ముగ్గురు క్రికెట్ లావాదేవీలను పరిశీలించుటకు గాను వారితో పాటు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న రొక్కం స్వాతి నాయుడు అలియాస్ తనూజ్ తండ్రి లక్ష్మణరావు ఏపీహెచ్బి కాలనీ శ్రీకాకుళం అనువాని రాక కోసం చూస్తూ, బెట్టింగ్ లావాదేవీలను జరిపిన పుస్తకం పరిశీలిస్తుండగా పట్టుబడ్డారన్నారు. వారి వద్ద నుండి 5 మొబైల్ ఫోన్లను, బెట్టింగ్ వివరాలు నమోదు చేసిన పుస్తకమును, రూ.8500లను సీజ్ చేసి మధ్యవర్తుల రిపోర్టు ద్వారా పై ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు నాలుగువ ముద్దాయి తనుజ్ పరారీలో ఉండగా, శ్రీకాకుళం రూరల్ ఎస్ఐ మధ్యవర్తుల రిపోర్టుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అరెస్ట్ కాబడిన వారు... మంత్రి ధనుంజయరావు, శ్రీకాకుళం మండలం. దయాల శ్రీనివాసరావు విశాఖపట్నం, దయాల సంగీత విశాఖపట్నం. రొక్కం వెంకట స్వాతి నాయుడు ఏపీహెచ్బి కాలనీకి చిందిన నాయుడు పరారీలో ఉన్నాడు.

ప్రతిభకు ప్రశంస... ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహణకు పాల్పడుతున్న నేరస్థలను పట్టుకోవడంలో అదనపు ఎస్పీ పి శ్రీనివాసరావు, శ్రీకాకుళం టౌన్ డిఎస్పి సిహెచ్ వివేకానంద పర్యవేక్షణలో క్రియాశీలంగా వ్యవహరించిన సీఐలు పైడిపు నాయుడు, అవతారం, ఎచ్చెర్ల ఎస్సై వి సందీప్ కుమార్, రూరల్ ఎస్సై రాము,ఏఎస్ఐ కే రమేష్ దేవ్, శ్రీనివాస రావు, పోలీస్ కానిస్టేబుల్ కే దివాకర్ కే శ్రీనివాసరావు సిహెచ్, గణేష్, రామారావు, నారాయణ రావు అను పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. ఈ సమావేశంలో ఎస్పీ కేవీ రమణ డిఎస్పి సిహెచ్ వివేకానంద సిఐలు పైడిపు నాయుడు, అవతారం, ఎస్సైలు సందీప్ కుమార్, రాము పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిర్లపుట్టుగ బాధితులకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించండి

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి:కంచిలి మండలం తలతంపర పంచాయతీ సిర్లపుట్టుగ గ్రామంలో విద్యుదాఘాతంగా మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఎక్స్‌గ్రేషియా ఇప్పించేందుకు కృషి చేయాలని మాజీ సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి జిల్లా కలెక్టర్ దినకర్ పుండ్కర్‌ను విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. సిర్లపుట్టుగ గ్రామంలో అమ్మవారి సంబరాల్లో విద్యుత్ షాక్‌కు గురై నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు చిన్నారులతో పాటు మరో యువకుడు మృతి చెందారని ఈ ప్రమాదంలో విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంపైనే విమర్శలు వినిపిస్తున్నాయని వివరించారు. ఇటువంటి పరిస్థితుల్లో బాధితులకు ప్రభుత్వం ద్వారా ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. ఇటువంటి నిరుపేద బాధితులను ఆదుకోవడం అందరి కర్తవ్యం, బాధ్యత అని గుర్తు చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ స్థానిక అధికారుల నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ పేర్కొన్నారు.

నిత్యవసర సరుకుల గిడ్డంగిని పున:ప్రారంభించండి

విశాలాంధ్ర-జలుమూరు : మండల కేంద్రం సారవకోటలో నిత్యవసర సరుకుల గిడ్డంని పునః ప్రారంభించాలని పలువురు ప్రజా ప్రతినిధులు పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కొన్ని దశాబ్దాల సంవత్సరాలుగా ఇక్కడ గిడ్డంగి ఉండేదని అనివార్య కారణాల వలన 5సంవత్సరాల క్రితం దీనిని ఎత్తివేసి జలుమూరు గిడ్డంగిలో విలీనం చేశారని పలువురు స్పష్టం చేశారు. సుమారు 35 రేషన్ డిపోలకు సరుకులు అందించే గిడ్డంగిని మార్చడం ఈ ప్రాంతంలో అనేక ఇబ్బందులు ఎదుర్పడ్డాయని, ముఖ్యంగా అతి మారుమూల గిరిజన డిపోలకు వెళ్లాలంటే జలుమూరు నుండి తెచ్చేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు డీలర్లు తెలిపారు. వర్షాకాలంలో సరుకు ఎక్కడ తడిసిపోయి ముద్దవతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు పరిశీలించి దీనిని పునః ప్రారంభించాలని కోరుతున్నారు. గతంలో అనేక దఫాలు స్థానిక ప్రజాప్రతినిధులు కు తెలియజేసినట్లు సారవకోట ప్రాంత ప్రజలు తెలిపారు.

మోడల్ స్కూల్ మరమ్మతులకు నిధులు మంజూరు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస నియోజకవర్గ పరిధి లోని పొందూ రు మండలం వావిలపల్లి పేట, బూర్జ మండలం ఓవి పేట మోడల్ పాఠశాలల మరమ్మత్తుల కు 30లక్షల నిధులు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ మోడల్ పాఠశాల మేజర్ మరమ్మత్తుల కోసం ఒక్కొక్క పాఠ శాలకు 15 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేసి నట్లు వివరించారు. నిధులు మంజూరు చేసినందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు రవికుమార్ అభినందనలు తెలిపారు. పాఠశాల విద్య బలోపేతం దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగం గానే నిధులు మంజూ రైనట్టు వివరించారు.

విత్తనాల ఎంపికలో తగిన జాగ్రత్తలు అవసరం

- జిల్లా వ్యవసాయాధికారి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఖరీఫ్ సీజన్లో నాణ్యమైన విత్తనాల ఎంపికలో రైతులు తగిన జాగ్రత్తలు అవసరమని జిల్లా వ్యవసాయధికారి కె. త్రినాధస్వామి అన్నారు. మండలం చిలకపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్య క్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సరైన యాజమాన్య పద్ధతులు పాటించడంతోనే అధిక దిగుబడులు సాధిం చవచ్చన్నారు. విత్తనాలు నాటే ముందు పచ్చిరొట్ట వేయాలన్నారు. నీటి నిల్వ కుంటల ఆవశ్యకతను వివరించారు. రాగోలు వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ఉదయబాబు మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ రకపు వరి విత్తనాలు, తెగుళ్ల నివారణ తదితర వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు హేమ, గాంధీ. వ్యవసాయ శాఖ ఏడీలు బగ్గు రజని, భవానీ శంకర్, కేవీకే శాస్త్రవేత్త సునీత, ఇన్చార్జి వ్యవసాయాధికారి దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ చిలక రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు నవధాన్యాలను పంపిణీ చేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నందిగాం: రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల తెదేపా అధ్యక్షుడు పినకాన అజయకుమార్ అన్నారు. మండలం నర్సిపురం పశువైద్య శాల ఆవరణలో 50 కిలోలు ఉండే 35 సంచుల పశుదాణాను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

తిలారు రైల్వేస్టేషన్లో తత్కాల్ టికెట్ల కేంద్రాన్ని ప్రారంభించండి

విశాలాంధ్ర-జలుమూరు: మండలం తిలారు రైల్వేస్టేషన్లో తత్కాల్ రిజర్వేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు గతంలో ఇక్కడ తత్కాల్ రిజర్వేషన్ అవకాశం ఉంటుందని అనివార్య కారణాల వలన దీన్ని అకారణంగా ఎత్తివేశారు అప్పట్నుండి ఈ ప్రాంత ప్రయాణికులు అత్యవసర రిజర్వేషన్ కోసం అనేక ఇక్కట్లు పడుతున్నట్లు తెలిపారు ఈ రైల్వే స్టేషన్ నుండి పోలాకి నరసన్నపేట జలుమూరు సారవకోట కోటబొమ్మాళి మండలాల ప్రయాణికులు నిత్యం అనేక ప్రాంతాలకు విద్యార్థిని విద్యార్థులు చదువులు కోసం దూర ప్రాంతాల వైద్యం కోసం ప్రయాణం సాగిస్తున్నారని అటువంటి స్టేషన్లో తత్కాల్ సదుపాయం లేకపోవడం అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి పాలకులు అధికారులు పరిశీలించి ఇక్కడ తత్కాల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు జిల్లాలో చిన్న రైల్వేస్టేషన్లో మంచి ఆదాయం వచ్చే ఈ స్టేషన్ కి తత్కాల్ అవసరమని పలువురు అంటున్నారు.

మహానాడు గ్రాండ్ సక్సెస్

విశాలాంధ్ర-రణస్థలం : కడప మహానాడు సభ విజయవంతం చేసినటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన టిఎన్ఎస్ఎఫ్ విజయనగరం పార్లమెంటరీ సెక్రెటరీ బాలి మధుసూదన్‌రావు ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. మహానాడు ప్రాంగణం వద్ద టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి, యువనేత నారా లోకేష్‌ని రాష్ట్ర పార్టీలి లిఅధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ని, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో కలిసిన టీఎన్‌టీయు విజయనగరం పార్లమెంట్ సెక్రెటరీ బాలి మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిలి మండలం బైరిపురం గ్రామపంచాయతీ లోవోల్టేజీ సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఈ సమస్యను గ్రామస్తులు టీడీపీ సీనియర్ నేత మాదిన రామారావు దృష్టికి తీసుకు రాగా ఆయన ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో మాట్లాడారు. సంబంధిత అధికారుల ద్వారా గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. ఈ మేరకు శుక్రవారం మాదిన రామారావు ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ట్రాన్స్‌ఫార్మర్‌కు పూజలు చేసి ప్రారంభించారు. హరిబాబు, భాస్కరరావు, శ్రీనివాసరావు, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా నవగ్రహ మండపం పున:ప్రతిష్ట

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని జగతి గ్రామంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న నవగ్రహ మండపం, పానమట్టం, ధ్వజస్తంభం పునఃప్రతిష్ట కార్యక్రమంలో వేడుకగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం నుంచి క్షీరాధివాసం, పంచామృతాది విశేష ద్రవ్య ఆధివాసం, హెూమాలు నిర్వహించారు. నవ గ్రహ విగ్రహాలను వేద పండితులు పంచామృతాలతో శుద్ధిచేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మండపంలో ప్రతిష్టించారు. ఇందులో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రేపటి నుంచి మెట్టూరులో కొండమహాకాళి సంబరాలు

విశాలాంధ్ర- వజ్రపుకొత్తూరు : మెట్టూరులో కొండమహాకాళి గ్రామదేవత ఉత్సవాలు ఆదివారం నుంచి నిర్వహిస్తు న్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ తెలిపింది. మూడు రోజులు పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ వగటి వేశాలతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. మంగళవారం అమ్మవారికి చల్లదనం కార్యక్రమం చేపట్టిన తరువాత ఉత్సవాలు ముగిస్తాయని తెలిపారు.

కోర్టుకు హాజరైన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-కొత్తూరు : వైసిపి ప్రభుత్వ అధికార సమయంలో జరిగిన హిరమండలం జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రభుత్వం కక్ష పురితంగా జెడ్పిటిసి ఎన్నికల ఫలితల రోజున మాజీ ఎమ్మెల్యే వెంకటరమణమూర్తితో సహా 8 మందిపై అక్రమ కేసులు పెట్టడంతో శుక్రవారం కొత్తూరు కోర్టు వాయిదకు ప్రస్తుత శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి బాధిత నాయకులతో హాజరైయ్యారు. ప్రభుత్వం భవనాలకు వైకాపా రంగులు వేస్తున్నారని అడిగినందుకు గాను మరో కేసులో తెదేపా రాష్ట్ర కార్యదర్శి సాగర్‌తో పాటు 14మందిపై అక్రమ కేసులు పెట్టడంతో కోర్టు వాయిదకు బాధితు నాయకులతో పాటు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ హాజరైయ్యారు.

చినుకుపడితే సిల్టే...

- అరకొర పనులతో నెరవేరని లక్ష్యం

విశాలాంధ్ర - ఆమదాలవలస: పట్టణ ప్రధాన రహదారి పై చినుకు పడితే చాలు ఇసుక మట్టి సైడ్ కాలవల లోకి చేరి నీరు పేరుకు పోతుంది. ఇటీవల కాలవల్లో సిల్ట్ తొలగించేందుకు 25 లక్షల రూపాయలు మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి మంజూరు చేసి పనులు చేశారు. పనుల్లో స్థానిక నాయకులు చోరవడి పనులు అం తంత మాత్రం గానే చేశారు. అసంపూర్తి పనులు కావడంతో డ్రైనేజీల్లో ఎక్కడి సిల్ట్ అక్కడే నిల్వ ఉండిపోతుంది. దీంతో నీరు రోడ్లు పైకి రావడంతో చెత్త రోడ్లపై నిల్వ ఉంటుంది. 25 లక్షల రూపాయలతో పనులు జరిగిన ప్రయోజనం లేదని స్థానికులు అంటు న్నారు. అంతేకాకుండా ప్రధాన రహదారిలో కాలవలు పూర్తిగా పని ప్రారంభించలేదు. అప్పట్లో కాంట్రాక్టకు గిట్టుబాటు కాలేదని అధికారులె చెప్పటం విశేషం. ఇటీవల పడుతున్న వర్షాలకు రోడ్లు పైన సిల్ట్ పేరు కుపోవడంతో శానిటేషన్ వర్కర్లు వాటిని తొలగించా ల్సి వస్తుంది. ప్రజాధనం వృధా కావడంతో పాటు తిరిగి పనులు చేయాల్సి వస్తుంది. అధికారులు కమీ షన్ల కక్కుర్తిలో పడి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా తిరిగి ఆ పనులు చేయవలసి వస్తుంది. ప్రతి పనికి ముందస్తు ఆడిట్ ఉండడంతో పనులు జరిగిన తర్వాత అందులో పరిమాణాలు గానీ క్వాలిటీ గాని పరిశీలించిన దాఖలాలు కనిపిం చడం లేదు. ఉన్నతాధికారులు పట్టణంలో జరుగు తున్న పనులను పరిశీలించి లోపాలు సరిదిద్ది ప్రజా ధనం కాపాడవలసిన బాధ్యత ఉంది.

ఘనంగా సీఐటీయూ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలంలోని అరిణాం అక్కివలస పరిధిలోని నాగార్జున అగ్రికెమ్. శ్యాంపిస్టన్స్, ఎచ్చెర్లలోని ఏపీ బేవరేజస్ యూనిట్ వద్ద సీఐటీయూ 55వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీ.హెచ్. అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, కార్యదర్శి ఎన్వీ రమణ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం సాగిను న్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నేతలు అంబటి సత్యనారాయణ, మాన్యం రమణ, బంగార్రాజు, ఆదినారాయ ణ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రం జలుమూరు ఘనంగా యోగా దినోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రంలో జలుమూరు మండల సర్వసభ్య సమావేశం మందిరంలో శుక్రవారం మండల అభివృద్ధి అధికారి కే అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ జీవితానికి ఆరోగ్య ని అందించేది మహాయోగమని అన్నారు. 165 మంది ప్రత్యేకంగా శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పంచాయతీ విస్తరణ అధికారి పి ఉమామహేశ్వరరావు, ఇతర మండల స్థాయి అధికారులు సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-నందిగాం: స్థానిక అభయాంజనేయస్వామి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం విఘ్నేశ్వర పూజ చేసి స్వామి చిత్ర పటాన్ని పుర వీధుల్లో ఊరేగించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

తిరుమల తిరుపతి నుండి మబుగాంకు అమ్మవారి విగ్రహం తెచ్చేందుకు ఏర్పాట్లు : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-జలుమూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం ఆంధ్రుల ఆరాధ్య దైవం తిరుమల తిరుపతిలో గల తిరుమల తిరుపతి దేవస్థానం శిలా శిల్ప ఉత్పత్తి విభాగంకి శుక్రవారం మధ్యాహ్నం నరసన్నపేట శాసనసభ్యులు కుటుంబ సమేతంగా సందర్శించి మబుగాంలో నిర్మించనున్న అమ్మవారి ఆలయానికి సరిపడే విగ్రహం ఏర్పాటు కోసం శిల్పాలను పరిశీలించారు. ఎమ్మెల్యే రమణమూర్తి తో పాటు సతీమణి బగ్గు సుబ్బమ్మ, కుమార్తె అర్చన పాల్గొన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి విగ్రహం పంపించే ఏర్పాటు పై వివరించారు.

తిరుమలేశున్ని దర్శించుకున్న పలాస ఎమ్మెల్యే శిరీష

విశాలాంధ్ర-పలాస: కడపలో జరిగిన మహానాడులో పాల్గొన్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష శుక్రవారం తిరుమల చేరుకొని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని పలాస టిడిపి నాయకులతో కలసి దర్శించుకున్నారు. కడపలో నిర్వహించిన మహానాడు-2025లో పాల్గొని తిరుగు ప్రయాణంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు. ఆమెతో పాటు టీడీపీ నాయకులు వజ్జ బాబూరావు, పీరికట్ల విఠల్ రావు, సప్ప నవీన్ కుమార్, తమ్మినేని గంగారాం, మల్లిపెద్ది నరేంద్ర బాబు (చిన్ని), తదితరులు పాల్గొన్నారు.

పూర్తిగా పాడైన కిన్నర వాడ బుడితి ప్రధాన రహదారి

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం వడ్డినవలస ప్రధాన రహదారి నుండి కిన్నెరవాడ మీదుగా బుడితి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వాన్నంగా తయారయింది. దశాబ్ద కాలం క్రితం నిర్మించిన రహదారి నేడు పూర్తిగా అధ్వానంగా తయారయిందని ఆ ప్రాంత ప్రజలు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. అనేక గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉన్న ఇటువంటి ముఖ్యదారులను ప్రభుత్వం తక్షణమే నిర్మించాలని ప్రజలు కోరారు. వడ్డీన వలస జంక్షన్ నుండి బుడితి వరకు నాలుగు కిలోమీటర్ల పొడవగల రహదారి పై ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. పరిశీలించి తక్షణమే నిధులు మంజూరు చేయాలని పలువురు కోరారు.

పలు కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం

విశాలాంధ్ర-కొత్తూరు: కొత్తూరు మండలం గురాడి గ్రామం లో బీజేపీ కార్యకర్త బోర వినోద్ కు బైక్ ఆక్సిడెంట్ లో గాయపడ్డారని తెలిసి ఆయనను పరామర్శించి, అతని ఆరోగ్య వివరాలు అడిగితెలుసుకున బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు గారు. ఆయనతో పాటు కొత్తూరు మండల అధ్యక్షులు బురడా భాస్కరరావు, జాన్ కటారి, పల్ల అప్పలరాజుఉన్నారు.

30ఏళ్ల తరువాత అపూర్వ స్నేహితులు ఆత్మీక కలయిక

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : స్నేహితులుగా 30 ఏళ్ల వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంతా ఒక చోటకు చేరి ఆత్మీయ కలయిక నిర్వహించారు. మండలంలో మెట్టూరు గ్రామానికి చెందిన 1994-95 సంవత్సరం విద్యార్థులు 2025 నాటికి వీరు 30 వసంతాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హైస్కూలు ఆవరణలో అంతా కలుసుకొని సందండి చేశారు. వీరులో చాలా మంది దేశ విదేశాలల్లో ఉద్యోగాలులో స్థిరపడి ఉన్నారు. అయితే గ్రామంలో జరుగుతున్న కొండ మహాకాళి అమ్మవారు సంబరాలకు అంతా గ్రామానికి రావడంతో స్నేహితుల అపూర్వకలయిక ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తొలినాళ్లలో వారు ఆడుకున్న క్రికెట్, వాలిబాల్, కబాడీ ఆటలు గెలుచుకున్న బహుమతులు, గ్రామాభివృద్ధిలో అందించిన తోడ్పాటు, పారిశుధ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న సంఘటనలు, చిన్నచిన్న అల్లర్లు గుర్తు చేసుకొని సరదగా గడిపారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలను, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మిత్ర బృందంలో వివిధ కారణాలతో మృతిచెందిన వారికి సంతాపం చెప్పారు. అలాగే ఆర్థిక ఇబ్బందులల్లో ఉన్న స్నేమితులకు తోడ్పాటు అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ కలయిక ఎంతో అనుభూతి ఇచ్చిందని పేర్కొని ఈ కలయికకు గుర్తుగా జ్ఞాపికులు అందించుకున్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మించకుండా వదిలేశారు..

ప్రజలు అవస్థలు పడుతున్నారు..!

విశాలాంధ్ర-మందస: మండలం సిద్దిగాం పంచాయతీ పింపిడియా గ్రామానికి నిర్మించాల్సిన సిమెంటు రోడ్డును నిర్మించకుండా నిర్లక్ష్యంగా సంబంధిత శాఖ నాలుగేళ్లుగా ఇలా వదిలేశారు. దీనివలన ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. సుమారు అర కిలోమీటరు దూరం గల మట్టి రోడ్డును సిమెంట్ రోడ్డుగా నిర్మాణానికి 2021 సంవత్సరంలో గత వైసీపీ ప్రభుత్వంలో 74 లక్ష రూపాయలు మంజూరయ్యాయి సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డుపై మెటల్ రాయిని వేసి కాంట్రాక్టర్ ఇలా వదిలేశారు. ఈ గ్రామ ప్రజలు దశాబ్దాలు తరబడి సిమెంట్ రహదారి కోసం ఎన్నో కలలు కన్నారు. కానీ ఈ గ్రామ ప్రజల కలలు కలగానే మిగిలి పోయాయి. రోడ్డు నిర్మాణం పనులు జరుపుకుండా పూర్తిగా నిలిపివేయడం రోడ్డు మధ్యలో రాళు తేలిపోవడంతో ప్రజలు నడవడానికి ఇబ్బందులు పడు తున్నారు. ద్విచక్ర వాహనాలు ఈ రోడ్డు మీదుగా నడపాలంటే వాహన చోదకులకు కష్ట తరంగా మారింది. ఒక్కొక్కసారి ఈ రోడ్డు మీద ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ప్రయాణికులు ప్రమాదవశత్తు వాహనాలు బోల్తా పడి గాయాలు పాల వుతున్నారు. ఇప్పటి కైనా ఉన్నతాధి కారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఈ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

కొత్తూరు మహిళ టైలరింగ్ శిక్షణ కేంద్రం. కు బీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కితాబు

విశాలాంధ్ర-కొత్తూరు. ఇటీవల ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా ప్రారంభమైన కొత్తూరు మండల కేంద్రంలోజూనియర్ కళాశాల ప్రాంగణంలోని మహిళ టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని. బీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ గడ్డెమ్మ శుక్రవారం పరిశీలించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలోనే అన్నీ మహిళ టైలరింగ్ శిక్షణ కేంద్రాలకు కన్న పర్ఫామెన్స్ లో గాని, అటెండెన్స్ లో గాని స్థానంలో ఉందని దానికి కారణం శిక్షణ కేంద్రాన్ని నిరంతరం వైస్ . ఎంపీపీ. లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పర్యవేక్షించడం ,,ప్రోత్సాహమే వలనే.జిల్లా లో మొదటి స్థానంలో ఉందని. అన్నారూ . .దీనికి అన్ని రకాల మా నుండి ప్రోత్సాహం అందిస్తామని మీ ఎమ్మెల్యే ద్వారా మరిన్ని టైలరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు గారితో పాటు ఎంపిడిఓ నీరజ గారు,టిడిపి నాయకులు నీటి సంఘం అధ్యక్షులు బోర శ్రీరాములు మరియు నీటి సంఘం ఉపాధ్యక్షులు పడాల వెంకట క్రిష్ణ మొదలగు వారు ఉన్నారు.

జగనన్న లేఅవుట్ లో భారీ కుంభకోణం

- రికార్డుల్లో లేని జగనన్న లేఅవుట్
- రెవెన్యూ అధికారుల ఫోర్జరీ సంతకాలతో ఇళ్ల పట్టాలు పంపిణీ
- ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయంలో రికార్డుల మాయం
- అక్రమ నిర్మాణాలు తొలగించి, అనర్హుల పట్టాలను స్వాధీనం చేసుకుంటాం
- రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి

విశాలాంధ్ర-టెక్కలి: గత ప్రభుత్వ హయాంలో జగతిమెట్ట సమీపంలో ఉన్న జగనన్న కాలనీ లేఔట్ లో ఇల్లు పట్టాలు పంపిణీలు భారీ కుంభకోణం జరిగినట్లు శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి తెలిపారు. గురువారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెక్కలి జగతిమెట్ట వద్ద గల జగనన్న కాలనీలో అవకతవకలు జరిగాయని, అనర్హులకు పట్టాలు ఇచ్చారని గత ఐదు మాసాలుగా వస్తున్న పత్రికా కథనాలు నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు జరిపామని దీనిపై పూర్తి వివరాలు అందిస్తున్నట్లు ఆయన వివరించారు. వేరే మండలాల నుంచి వచ్చిన రెవెన్యూ అధికారులతో జగనన్న కాలనీ పై సమగ్ర దర్యాప్తు జరిపామని స్పష్టం చేశారు. ముందుగా అర్హులుగా ఉన్న పట్టాదారులు తమ పట్టాలు చూపించాలని వెళ్ళినప్పటికీ అక్కడ ఉన్న లబ్ధిదారులు ఎవరు స్పం దించలేదని ఆయన పేర్కొన్నారు. ముందుగా జగనన్న కాలనీ కోసం 70 మంది రైతులు దగ్గర భూమిని సేకరించడం జరిగిందని,వారికి పేమెంట్లు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. అయితే 70 మంది రైతులు వద్ద భూమిని సేకరించినట్లు ఉన్న కేవలం 56 మంది రైతులకు మాత్రమే పేమెంట్ ఇవ్వడం జరిగిందిని, భూములు ఇచ్చిన రైతులకు ఒక ఇళ్ల స్థలం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని 56 మంది రైతులకు మాత్రమే ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. 70 మంది రైతుల్లో 36 మంది రైతులకు మాత్రమే పేమెంట్లు జరిగాయని మిగతా 40 మంది రైతులు తప్పుడు డాక్యుమెంట్లని నిర్ధారించడం జరిగిందని అన్నారు. జగనన్న కాలనీలో 389 లేఔట్లు వేయడం జరిగిందని,306 పట్టాలు నవరత్న యాప్ లో ఆన్లైన్లో మ్యాపింగ్ అయ్యాయని వాటిలో 12 మంది లబ్ధిదారులు పూర్తిగా నిర్మాణం చేపట్టలేదని వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అందులో 132 పునాది స్థాయిలో ఉన్నాయని,104 ఇల్లు నిర్మాణాలు దశలో ఉన్నాయని, 58 ఇల్లు స్లాబ్ దశలో ఉన్నాయని తెలిపారు. వీరు ఎవరు కూడా సర్వే చేస్తున్నపుడు సర్వే టీం కి సహకరించలేదని ఒరిజినల్ గా వాళ్లకు ఉన్న పత్రాలను చూపించలేదని అన్నారు. లేఔట్ లో 70 పట్టాలిచ్చి 47 మందికి మాత్రమే నవరత్నాలు పోర్టల్ లో మ్యాపింగ్ జరగడం అయిందని ఆయన వివరించారు. 47 పట్టాల్లో 16 ఖాళగా ఉన్నాయని, 14 ఇల్లు పునాది స్థాయిలో ఉన్నాయని, మాత్రమే నిర్మాణం జరగలేదని ఆయన వివరించారు. ఇందులో 19 ఇల్లుకు మ్యాపింగ్ జరగలేదని, వీటిలో 14 ఇల్లు పునాదిస్తాయి, రెండిల్లు స్లాబ్ స్థాయి, మూడిళ్ల నిర్మాణం జరిగినట్లు తెలిపారు. అయితే గత ఐదు మాసాలుగా ఈ కాలనీ పరిధిలో జరుగుతున్న సర్వేలో లబ్దిదారులు ఎవరూ సహకరించలేదని పట్టాలు పొందినవారు చూపించలేదని వీళ్ళందరికీ మరో వారం రోజులు అవకాశం ఇస్తున్నట్లు ఈ వారం రోజుల్లో వారి యొక్క పట్టాలు చూపించి నిజమైన లబ్ధిదారులుగా నిరూపించుకోవాలని కోరారు. లేనియెడల వీటిని ఆక్రమణగా భావించి తొలగిస్తామని హెచ్చరించారు. ఇల్లు కట్టుకున్న వారికి మరో అవకాశం ఇస్తామని ఈలోగా వారు వారి యొక్క పత్రాలను కార్యాలయం కి తెచ్చి చూపించాలని కోరారు.

- జగనన్న కాలనీలో అంతా రెవెన్యూ మాయే...

జగనన్న కాలనీలో తాము జరిపిన సర్వేలో అంత తమ రెవిన్యూ డిపార్ట్మెంట్ చేసినా అవకతవకలే కనిపించే అని అన్నారు. ఆ కాలనీ కి సంబంధించి ఎటువంటి రికార్డులు గాని ఇచ్చిన పట్టాలకు ప్రూఫులు గాని తమ కార్యాలయంలో లేవని ఆయన స్పష్టం చేశారు. కనీసం లేఔట్ ప్లాన్ లేదని, లబ్ధిదారుల లాటరీ వేసిన పేర్లు లేవని తెలిపారు. ఇందులో ఎమ్మార్వోలు 2, డిప్యూటీ తహసిల్దార్ ౧1, ఆర్ ఐ ౧1, వీఆర్వోలు ౧ 3, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ౧1, విలేజ్ సర్వేయర్ ౧1 కలిపి కుంభకోణం చేసినట్లు స్పష్టం చేశారు. వీరిపై ప్రాథమికంగా దర్యాప్తు జరిపి జిల్లా కలెక్టర్ కు సిఫారి చేస్తూ వీరిపై తగిన కఠినమైన చర్యలు తీసుకునే విధంగా నివేదిక సమర్పించినట్లు ఆయన వివరించారు. జగనన్న కాలనీలో ఇప్పటికీ తాము నిజమైన లబ్ధిదారులకు అవకాశం ఇస్తామని లేదంటే పునాది లెవెల్ లో ఉన్న స్వాధీనం చేసుకుంటామని ఆయన వివరించారు. స్వాధీనం చేసుకున్న స్థలాన్ని నిజమైన లబ్ధిదారులను గుర్తించి త్వరలో అందజేస్తామని ఆయన తెలియజేశారు.